بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 16.12.2016 (Telugu)**

**ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిధిని దాటి ఏ ప్రవక్త కాలేడు, ఏ క్రొత్త శాసనము రాలేదు. మేము హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాతు వస్సలాంను మసీహ్, మహ్దీ స్థాయిలో ప్రవక్తగా నమ్మినచో వారి సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ బానసత్వములో యుంచుచు నమ్ముతాము. గత విద్యావంతుల అభిప్రాయము కూడ ఇలాగే యుండెను.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 16.12.2016 తేదీన - జర్మనీలో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

మనమిప్పుడు ఇస్లామీ నెల రబీవుల్ అవ్వల్‌లో యున్నాము. 12వ తేదీన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మించినందున ఇస్లామీ ప్రపంచము ప్రత్యేకంగా పాకిస్తాన్, భారత్‌లో ఈ నెలకు ప్రత్యేక ప్రాముఖ్యత గలదు. ఒక పరిశోధన ఇలా సూచించును. ఒక ఈజిప్టు విద్యావేత్త పరిశోధన ప్రకారము 9 రబీవుల్ అవ్వల్ అగునని హజ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ రజియల్లాహు అన్హు గారు “సీరత్ ఖాతమున్నబియ్యీన్”లో వ్రాసినారు. ఏది ఏమైనప్పటికి మన యజమాని, విధేయతార్హులు హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రబీవుల్ అవ్వల్ నెలలో జన్మించినారు. కాని విచారమేమనగా మానవజాతి ఉపకారి, ప్రపంచ దయాసాగరునిగా జన్మించిన సంతోషములో ఈ రోజును జరుపుకుంటారు. కాని పరస్పరం ముస్లిములు قلوبهم شتى అనగా “వారి హృదయములు పగిలిపోయి యున్నవి” ప్రకారము యున్నారు. ముస్లిముల పరస్పర సంబంధముల ప్రత్యేకత అల్లాహ్ తఆలా رحماء بينهم అనగా పరస్పరం అపారదయామయులు అని తెలిపెను. ఈ కరుణ విషయము అటుంచితే వీరిలో అధికులు ఒకరు మరొకరి ప్రాణ శత్రువులగా యున్నారు. ప్రతి రోజు వార్తలు వచ్చుచున్నాయి. ముస్లిముల చేతులలోనే వందలాది ముస్లిములు హతమగుచున్నారు. ఈ విషయము అల్లాహ్ తఆలా, అతని ప్రవక్తకు అత్యంత అఇష్టమైనది. ముస్లిమును ముస్లిమే హత్య చేయుచున్నాడు. అల్లాహ్, ప్రవక్త పేరున హత్య చేయుచున్నాడు. సకల లోకాల సంరక్షకుడైన, దయామయుడు, పరమకారుణ్యమూర్తి అయిన అల్లాహ్, ప్రపంచ దయాసాగరుడైన ప్రవక్త పేరున ఈ క్రూర, హింసాత్మక ఉదాహరణలు నెలకొల్పుచు నిస్సహాయులు, స్త్రీలు, పిల్లలు, అమాయకులను నిరాశ్రయులుగా చేయుచున్నారు. నగ్నము, ఆకలికి గురి చేయుచున్నారు. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త పేరున ఎంతో ధైర్యము, నిస్సిగ్గుగా ఇదంతా చేయుచున్నారు. ఒక ముస్లిమును ఉద్దేశపూర్వకముగా హతమార్చడం మిమ్ములను నరకానికి తీసుకెళ్ళునని అల్లాహ్ తఆలా తెలిపెను. ఒక అమాయకున్ని హత్య చేసి మీరు నరకము నుండి తప్పించుకోలేరు. కాని ఈ మత గుత్తేదార్లు, స్వార్థపరులైన నాయకులు సామాన్య, అల్ప విద్యావంతులైన ముస్లిములకు స్వర్గపు ఆశ చూపి ఇటువంటి కార్యములోకి నెట్టుచున్నారు. వీరు ఇస్లాంను ఎంతగా అపనిందకు గురి చేసినారనగా నేడు ముస్లిమేతర ప్రపంచములో ఇస్లాం పేరున మొదటగా ముస్లిమేతరులకు వచ్చే ఆలోచన హింస, క్రూరత్వము. కాని ఒక్క విషయములో ఈ నామ మాత్రపు ముస్లిం నాయకులు ఏకమవుతారు లేదా పండితులు (ఉలమాలు) ఏకమై ఒకరు మరొకరికి సహకరించు మాటలు లేదా ఆదేశములిస్తారు. అల్లాహ్ తఆలా అతని ప్రవక్త ఆదేశించిన దానికి వ్యతిరేకమైన విషయమది. అల్లాహ్ తఆలా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఆదేశించిరి. ముస్లిముల హృదయములు పరస్పరం పగిలిపోయి قلوبهم شتى స్థితి ఏర్పడినప్పుడు, ముస్లిం మరో ముస్లిం గొంతు కోసినప్పుడు, ముస్లిం ఉలమాల వద్ద మార్గదర్శనము యున్నదని మార్గదర్శనము కొరకు ప్రజలు పోయినప్పుడు ఆ ఉలమాలు కూడ అల్లాహ్ తఆలా నుండి దూరము చేయునటువంటి పనులలో నిమగ్నమై

యుందురు. సామాన్య ప్రజల కంటే హీనమైన స్థితిలో వారుందురు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. علماءهم شر من تحت اديم السماء అనగా "ఆకాశము క్రింద అతి నీచమైన ప్రాణులుగా వారుందురు". ఎందుకనగా వారు కుట్రలు చేయుదురు, వారి నుండే కుట్రలు వెలువడును. ఈ విషయమునే మనము నేడు అధిక ఉలమాలలో గమనించుచున్నాము. అగ్నిని చల్లార్చే బదులు వీరు అగ్నిని రగిలించుచున్నారు. ఈ స్థితిని వివరించుచు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఈ స్థితిలో ఇస్లాం సానుభూతి గల వారు నిరాశ చెందకూడదు. ఇటువంటి సమయములో మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అవతరింతురు. వారు తమ యజమాని, విధేయతార్ధ్వని సంపూర్ణ బానిసగా ముస్లిములకు కూడ, ముస్లిమేతరులకు కూడ ఇస్లాం నిజమైన బోధనను తెలుపును. ఇస్లాం అందమైన, ప్రకాశవంతమైన బోధనను ప్రపంచానికి తెలియజేయును. అనంతరం ఒకే సమాజముగా మార్చును. కాని నేను చెప్పినట్లు ఈ ఉలమాలు ఈ విషయమునే నిరాకరించుచున్నారు. ప్రజలకు, సామాన్య ముస్లిములకు కూడ తప్పుడు విషయములు చెప్పి పీడన స్థితిని ఏర్పరచుటకు కృషి చేయుచున్నారు. ప్రజల మనోభావాలతో ఆడుకుంటారు. వారిలో పీడనమును సృష్టించుటకు వారికి లేని విషయములను చెప్పుతారు.

ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని, వారిపై శాసనము సంపూర్ణమైనదని పూర్తి విశ్వాసము లేనిదే ఏ ముస్లిం కూడ ముస్లిం అనబడలేదని ప్రతి ముస్లిం విశ్వాసము. కాని అహ్మదీయులు ఖత్మె నబువ్వత్‌ను విశ్వసించరని ఈ మోసకారులైన మౌల్వీలు అమాయక ప్రజలను రెచ్చగొట్టుతారు. ఇందుకు ఇన్నా లిల్లాహ్ చదివి లానతుల్లాహి అలల్ కాజిబీన్ అనడం తప్ప మరేమి చేయలేము. అహ్మదీ అయిన తరువాత ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని నమ్మని వ్యక్తి దుష్టుడు, పాపిష్టుడు, ఇస్లాం పరిధిని దాటిన వ్యక్తి అగును. ఇటువంటి వ్యక్తితో అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌నకు ఎలాంటి సంబంధము లేదు. కాని ఖత్మె నబువ్వత్‌నకు స్వయాన ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన భావమునే అహ్మదీయులు అర్థము చెప్పుదురు. దీనిని పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ అల్లాహ్ తఆలా తెలిపెను. ఇక ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వము, వారు తెచ్చిన శాసనమును దాటి ఎటువంటి ప్రవక్త రాలేదు. ఒక సందర్భమున ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మరే ప్రవక్త అవతరించక పోయినచో ఈ సమాజములో అబూబకర్ అందరికంటే గొప్ప వ్యక్తి అగును. కనుక వారు ప్రవక్తృత్వ ద్వారమును మూసి వేయలేదు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిధిని దాటి ఏ ప్రవక్త కాలేదు, ఏ క్రొత్త శాసనము రాలేదు. మేము హ్రజత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాతు వస్సలాంను మసీహ్, మహ్దీ స్థాయిలో ప్రవక్తగా నమ్మినచో వారి సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ బానిసత్వములో యుంచుచు నమ్ముతాము. గత విద్యావంతుల అభిప్రాయము కూడ ఇలాగే యుండెను. మేము హ్రజత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాంను మసీహ్ మౌవూద్‌గా నమ్ముచు ప్రవక్త స్థాయి కల్పించినచో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వము వలన మాత్రమే.

12 రబీవుల్ అవ్వల్ పేరున ప్రవక్తృత్వ గౌరవము, ఖత్మె నబువ్వత్ నామముతో పాకిస్తాన్‌లో కొన్ని రోజుల క్రితం అనగా నాలుగు రోజుల క్రితం దోల్‌మియాల్‌లో దుష్టులు, మౌల్వీలు గుమికూడి ర్యాలీ తీసి మన మస్జిద్‌పై దాడి చేసినారు. మస్జిద్ లోపల అహ్మదీయులుండిరి. అహ్మదీయులు రానివ్వలేదు. లేదా లోపల తలుపులు మూసియున్నవి. కాని రక్షక భటులు చెప్పినందున అహ్మదీయులు తలుపులు తెరిచినారు. మేము మస్జిద్‌ను రక్షిస్తాము, తలుపులు తెరవాలని పోలీసులు చెప్పినందున తలుపులు తెరిచినారు. అప్పుడు ఈ దుష్టులు మస్జిద్‌లోకి ప్రవేశించినారు. పోలీస్ పక్కకు జరిగెను. తద్వారా వారు మస్జిద్ సామాగ్రిని బయటికి తీసి దహనం చేసినారు. ఇలా వారు తమ దృష్టిలో ఇస్లాంకు ఒక పెద్ద సేవ చేసినారు. ఏది ఏమైనప్పటికి మనము చట్టమును ఉల్లఘించకూడదు. ఉల్లఘించము. ఇహలోక సామాగ్రిని మేమెన్నడు లెక్క చేయలేదు. నష్టము కలిగించినారు సరే. చేయండి. కాని తమ విశ్వాసము, ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై సంపూర్ణ విశ్వాసముంచుకొను, దైవ ఏకత్వమును తమ హృదయములలో నాటుకొను విషయములో మేము మా ప్రాణాలను సైతం త్యాగం చేయగలము. దానిని వీడలేము. ఎల్లప్పుడు ఇదే చెప్పుచు వచ్చినాము. لا الہ الا اللہ محمد رسول اللہ లాఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదుర్రసూలుల్లాహ్ ప్రకటను మేము

వీడే ప్రసక్తే లేదు. ఇందుకు త్యాగములు సమర్పించుచు వచ్చినాము. వీరు ఆచారము మేరకు జన్మదినమును జరుపుకొంటారు. సాంప్రదాయముగా గుమికూడుతారు. ఉపన్యాసములు చేస్తారు. పాకిస్తాన్‌లో వీరి ఉపన్యాసములలో కూడ అధికముగా అహ్మదీయులను దూషించడం తప్ప మరేమి యుండదు. అసభ్య పదజాలంతో దూషించి తాత్కాలికంగా ఉత్సాహమును ప్రదిర్శంచెదరు. దీనితోనే ఇస్లాంకు వారు గొప్ప సేవ చేసినామని భావిస్తారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేసినప్పుడే నిజమైన సేవ చేయు బాధ్యతను అహ్మదియ్య జమాఅత్ స్వీకరించినది. దైవ ఏకత్వమును, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును స్థాపించుటకు వచ్చినానని, ఇస్లాం పునరుజ్జీవము నా ద్వారా సంభవించునని వారు ప్రకటించిరి. అనంతరం ద్వితీయ ఖలీఫా హయాంలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకంగా ముస్లిమేతరులు పత్రికలలో, పుస్తకములలో దూషణలు వ్రాసినప్పుడు, అతి అసభ్యకర భాషనుపయోగించి వ్రాయడం మొదలు పెట్టినప్పుడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్‌హు పెద్ద ఎత్తున భారతదేశములో జీవిత చరిత్ర సభలు నిర్వహించిరి. విభేదాలను వీడి అందరు కలిసికట్టుగా గుమికూడి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరపున రక్షణాత్మక చర్యలు చేపట్టవలసిన సమయమని అహ్మదీయులకు, అహ్మదీయేతరులందరికి పిలుపునిచ్చిరి. ఈ సభలను భారీ స్థాయిలో వారు ప్రారంభించినారు. సత్యస్వభావము గల ముస్లిమేతరులను కూడ ఇందుకు వారు ఆహ్వానించిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై సంపూర్ణ విశ్వాసము కలగియుండి, వారి గౌరవము, మార్యదను రక్షించుట ముస్లిముల విశ్వాసములో భాగమే. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లనిరి. వారు ప్రపంచ దయాసాగరులు. కనుక ముస్లిమేతరులలో సత్య స్వభావికులు కూడ వారి జీవిత చరిత్రను ప్రస్తావించవలెను. ఫలితముగా విద్యావంతులైన చాలా మంది, హిందువులతో సహా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర గురించి తమ వ్యాసములను చదివినారు. ఖాదియాన్‌లో క్రీ.శ. 1928లో మొదటి సభ జరిగినప్పుడు ఇద్దరి హిందు కవుల ప్రశంసనీయ పద్యములు అందులో చదవబడెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజి పిలుపు మేరకు భారత దేశమంతటా జీవిత చరిత్ర సభలు నిర్వహించబడినవి. అభిప్రాయ, విశ్వాస విభేదములున్నను చాలా మంది ఈ ప్రణాళికను, ప్రయత్నమును విజయవంతము చేసినారు. పత్రికలు దీని అగురించి అభిప్రాయములను వెల్లడించి, వార్తలు కూడ ప్రచురించినాయి.

అప్పుడు అల్‌ఫజల్ ప్రత్యేకంగా ఒక ఖాతమున్నబియ్యాన్ సంచికను ప్రచురించినది. ఆ తరువాత అహ్మదియ్య ముస్లిం జమాఅత్ క్రమం తప్పకుండా జీవిత చరిత్ర సభలను నిర్వహించుచున్నది. వారిచ్చిన నాలుగైదు విషయములలో 12 రబీవుల్ అవ్వల్‌నకు బదులుగా సంవత్సరమంతా వివిధ సందర్భములలో జీవిత చరిత్ర సమావేశములను నిర్వహించాలను విషయము కూడ యుండెను. ఇది అహ్మదియ్య జమాఅత్ చరిత్ర. సభలు నిర్వహించబడును. ఇప్పుడైతే అల్లాహ్ తఆలా కృపానుసారము అహ్మదియ్య జమాఅత్ స్థాపించబడిన రెండు వందలకు పై చిలుకు దేశములలో సభలు నిర్వహించబడుచున్నవి. ఖత్మె నబువ్వత్ స్థాయి నిజమైన భావమును గుర్తించేవారు అహ్మదీయులే యున్నారు. ఇన్ షా అల్లాహ్ సదా యుందురు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సరియైన స్థాయిని ప్రపంచానికి తెలియజేయుచున్నారు. ఎందుకనగా అల్లాహ్ తఆలా వరకు చేరాలంటే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆశ్రయించాలని, వారే మోక్షపు మార్గము, మరే మార్గము లేదని ఈ కాలపు ఇమామ్ మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం మనకు తెలిపిరి. వారెన్నడు తమను గొప్పగా నిరూపించుకోలేదు. ఎల్లప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్పతనమునే వెల్లడించినారు. మేము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యాన్‌గా విశ్వసించమను ఆరోపణను ఖండించుచు వారు అలైహిస్సలాం ఇట్లనిరి.

మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యాన్‌గా నమ్మమని నాపై, నా జమాఅత్‌పై నింద మోపబడుచున్నది. ఇది ఘోరమైన ఆరోపణ అని కూడ గుర్తుంచుకోవలెను. మేము ఎంత గట్టి నమ్మకముతో, విజ్ఞానము, వివేకముతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియాగా నమ్ముచున్నామో, విశ్వసించుచున్నామో దాని లక్షల వంతు కూడ ఇతరులు నమ్మరు. వారికింత అవగాహన లేనే లేదు. ఖాతముల్

అన్బియాలోని ఖత్మె నబువ్వత్‌లో గల వాస్తవమును, రహస్యమును వారు అసలే అర్థము చేసుకోరు. తాత ముత్తాతలతో వారొక పదమును విని యున్నారు. కాని దాని వాస్తవికత వారికి తెలియదు. ఖత్మె నబువ్వత్ ఏమిటో వారికి తెలియదు. దానిని నమ్మే భావమేమిటి ? కాని మేము సంపూర్ణ విజ్ఞానముతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియాగా విశ్వసించుచున్నామని అల్లాహ్‌కు తెసులు. ఖత్మె నబువ్వత్ వాస్తవికతను అల్లాహ్ తఆలా మాపై ఎలా ఆవిష్కరించినాడనగా, దాని విజ్ఞాన పానీయము మాకు త్రాగించెననగా మేమొక ప్రత్యేక అభిరుచిని పొందుచున్నాము. ఈ చెలిమ నుండి త్రాగిన వారు తప్ప మరెవ్వరు దానిని అంచనా వేయలేరు.

మమ్ములను ఖత్మె నబువ్వత్‌నకు విరుద్ధులుగా భావించువారు స్వయముగా అంధులే. వారి హృదయములు ఖాళీగా యున్నవి. నినాదాలు, కుట్రలు, కుతంత్రాలు, విధ్వంసము తప్ప వారి వద్ద యున్నదేమిటి ? ఇస్లాం సందేశమును ఇప్పుడు అహ్మదియ్య జమాఅత్ అందించుచున్నదానిని చూచి హజ్రత్ ఖాతముల్ అన్బియా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమాజము కొరకు కోరిన దుఆలతో మసీహ్ మౌవూద్ జమాఅత్ మాత్రమే భాగ్యము పొందుతున్నదనుటకు నిదర్శనము సరిపోదా ?

ఖత్మె నబువ్వత్ వాస్తవమును తెలుపుచు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. సర్వోన్నత విశ్వాసి, అత్యుత్తమ జ్ఞాని, ప్రవక్తల నాయకులైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తఆలా మనకు ప్రసాదించెను. సంపూర్ణ. మహాగొప్ప పుస్తకమును వారిపై అవతరింపజేసెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అనగా వారిపై ప్రవక్తృత్వము అంతమైనదనగా ఎవరో గొంతు పిసికి అంతము చేసినట్లు కాదు. ఇటువంటి ముగింపు గర్వించదగినది కాదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపైన నబువ్వత్ ముగిసినదనగా వారి సల్లల్లాహు అలైహి వసల్లంపైన సహజముగానే విశిష్టతలన్నియు అంతమైనవి. ఆదమ్ (అ) నుండి మరియమ్మ కుమారుడు మసీహ్ వరకు వివిధ ప్రవక్తలకు నొసంగబడిన విశిష్టతలన్నియు ఒకరికి ఒకటి మరొకరికి మరొకటి అన్నియు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంలో సమకూర్చబడినవి. కనుక సహజంగా వారు ఖాతమున్నబియ్యీన్ అయినారు. ఇలాగే విభిన్న పుస్తకములలో వచ్చుచున్న సకల బోధనలు, ఆదేశములు, విజ్ఞానములు పవిత్ర ఖుర్‌ఆన్‌పై అంతమైనవి. కనుక పవిత్ర ఖుర్‌ఆన్ సర్వోన్నత గ్రంథమైనది.

కావున శత్రువు ఏమైనా అనుకోవచ్చును. మాపై ఏ నిందలైనా మోపవచ్చును. ఆంహజ్రత్ సలల్లాహు అలైహి వసల్లం ప్రేమ మా హృదయములలో యున్నది. వారు ఖాతమున్నబియ్యీన్ అను భావము అందరికంటే ఎక్కువ మాకే గలదు. మాకిదంతా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రసాదించినారు. శత్రువు ప్రతి దాడి, దౌర్జన్యము తరువాత గతము కంటే ఎక్కువ మనము మన విశ్వాసములో ముందంజ వేయువారమగుదుము గాక! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపైన గతము కంటే ఎక్కువ దురూద్ పంపువారమగుదుము గాక! తద్వారా ముస్లిములకు వారి స్థాయి గూర్చి సరియైన భావము అర్థమగుగాక! మార్గ భ్రష్టులైన ఈ ముస్లిములు కూడ సన్మార్గమును పొందుదురు గాక! ప్రపంచములో ఇస్లాం అందమైన బోధన వ్యాపించుగాక! (ఆమీన్)

☆☆☆

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................